# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం 20 మార్చి 2025 | www.balagamtv.com | పేజీలు 4


## తెలంగాణ శాసనసభ, శాసన మండలి శుక్రవారానికి వాయిదా

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ శాసనసభ, శాసన మండలి శుక్రవారానికి వాయిదా పడ్డాయి. బుధవారం ఉదయం 11:14 గంటలకు శాసన సభలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. సుమారు గంటా 45 నిమిషాలపాటు బడ్జెట్ ప్రసంగం సాగింది. బడ్జెట్ అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. తిరిగి శుక్రవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. మరో వైపు శాసన మండలి సైతం శుక్రవారం ఉదయం 10 గంటలకు వాయిదా పడింది. మండలిలో మంత్రి శ్రీధర్ బాబు ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ స్పీచ్ పూర్తయిన తర్వాత సభను వాయిదా వేస్తున్నట్లు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ ప్రకటించారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. తోటి మంత్రులు కూడా ఒకరినొకరు భట్టిని అభినందించారు.

## శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు

రైతు భరోసా - రూ.18 వేల కోట్లు

వ్యవసాయ శాఖకు - రూ.24,439 కోట్లు

పశుసంవర్ధక శాఖకు - రూ.1,674 కోట్లు

పౌర సరఫరాల శాఖ- రూ.5,734 కోట్లు

విద్య - రూ.23,108 కోట్లు

ఉపాధి కల్పన - రూ.900 కోట్లు

పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి - రూ.31,605 కోట్లు

స్త్రీ, శిశు సంక్షేమం - రూ.2,861 కోట్లు

ఎస్సీ సంక్షేమం - రూ.40,232 కోట్లు

ఎస్టీ సంక్షేమం - రూ.17,169 కోట్లు

బీసీ సంక్షేమం - రూ.11,405 కోట్లు

మైనార్టీ సంక్షేమం - రూ.3,591 కోట్లు

చేనేత - రూ.371 కోట్లు

ఐటీ - రూ.774 కోట్లు

మహిళా, శిశు సంక్షేమానికి - రూ. 2,862 కోట్లు

హెచ్ సిటీ డెవలప్మెంట్ - రూ.150 కోట్లు

పారిశ్రామిక రంగం - రూ.3,525 కోట్లు

విద్యుత్ - రూ.21,221 కోట్లు

వైద్యారోగ్యం - రూ.12,393 కోట్లు



పురపాలక, పట్టణాభివృద్ధి - రూ.17,677 కోట్లు

నీటిపారుదల - రూ.23,373 కోట్లు

ఆర్ అండ్ బీ - రూ.5,907 కోట్లు

పర్యాటక రంగం - రూ.775 కోట్లు

సాంస్కృతిక రంగం - రూ.465 కోట్లు

అడవులు-పర్యావరణం - రూ.1,023 కోట్లు

దేవాదాయ, ధర్మాదాయ శాఖ - రూ.190 కోట్లు

శాంతిభద్రతలు - రూ.10,188 కోట్లు

ఇందిరమ్మ ఇళ్లకు - రూ.22,500 కోట్లు

ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 4.50 లక్షల ఇళ్లు

హెూంశాఖ-రూ.10,188 కోట్లు

క్రీడలు - రూ.465 కోట్లు

గృహజ్యోతి, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ కోసం - రూ.3 వేల కోట్లు

ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు

# తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు

- వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం
- ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి పెద్దపీట
- ఆ తర్వాత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రతిపాదనలు
- రాష్ట్ర బడ్జెట్‌ను ప్రతిపాదించిన డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క
- మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు





**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ మొత్తం రూ. 3,04,965 కోట్లతో రూపొందించబడింది. తెలంగాణ రైజింగ్ 2050 ప్రణాళికతో రూ.3,04,965 కోట్లతో 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రతిపాదించారు.రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా చూపెట్టారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి పెద్దపీట వేశారు. బుధవారం శాసనసభలో బడ్జెట్ ప్రసంగాన్ని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చదివి వినిపించారు. శాసన మండలిలో శాసనసభావ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

బడ్జెట్ ప్రవేశపెడుతూ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ "ప్రజాప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకత మరియు జవాబుదారీతనంతో సాగుతున్న మా ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉంది. సంక్షేమం-అభివృద్ధిని సమపాళ్ళలో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలనా రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతం అయ్యామని రాష్ట్ర ప్రజలకు తెలియచేస్తున్నాను.డా. బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశాన్ని ఒక రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం అమలు చేసే పటిష్టమైన ప్రజాస్వామ్య దేశంగా చూడాలనుకున్నారు. అందుకే, రాజ్యాంగ నైతికతనుఆయన పదేపదే నొక్కిచెప్పారు. రాజ్యాంగ నిర్మాత సూచించిన ఆ నైతిక విలువలనే సరిగ్గా పాటిస్తూ, మా ప్రజాపాలన సాగిస్తున్నాం.తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి కట్టబెట్టిన అధికారాన్ని, మేం ఎవరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టకుండా, అధికార పీఠం హెూదాగా భావించకుండా, ప్రజల జీవన స్థితిగతులు పెంచుతూ, మార్పు తెచ్చే బాధ్యతగా భావిస్తూ, వినమ్రంగా ప్రజలకు నిత్యం జవాబుదారీతనంతో ఉంటూ, విస్తృత ప్రజా ప్రయోజనాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం. దశాబ్ద కాలం పాలనా వ్యవస్థల విధ్వంసం ఆర్థిక అరాచకత్వంతో కూడిన పాలనతో ఛిద్రమైన తెలంగాణ పాలనా ఆర్థిక వ్యవస్థలని గాడిలో పెడుతూ, తెలంగాణ తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలు, లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని, మా ప్రభుత్వం నిరంతరం పని చేస్తున్నది.

"నిజం కూడా ప్రతి రోజు ప్రచారంలో ఉండాలి, లేదంటే అబద్ధం నిజంగా మారి రాష్ట్రాన్ని, దేశాన్నే కాదు ప్రపంచాన్ని కూడా నాశనం చేస్తుంది". ప్రభుత్వం చేసే ప్రతి చర్యను శంకిస్తూ, నిరాధారమైన విమర్శలు చేయడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో, సొంత పత్రికలలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఇటువంటి కువిమర్శలను సమర్థవంతంగా తిప్పికొడుతూ, వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం మా బాధ్యత. నిజం ప్రజలకు చెప్పకపోతే, స్వార్థపరులు ప్రచారం చేసే అబద్ధాలేనిజాలుగా భ్రమించే ప్రమాదం ఉంది. అందుకే, ఎప్పటికప్పుడు సత్యాలను ప్రజల ముందు ఉంచుతూ ముందుకు సాగుతున్నాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా, సమాఖ్య స్ఫూర్తిని మా ప్రభుత్వం కొనసాగిస్తోంది. సమ్మిళిత అభివృద్ధి, ప్రజలకందించేందుకుగాను, సాగుతున్నాం. ప్రజాస్వామ్యబద్ధంగా సంక్షేమాలను ముందుకు అభివృద్ధి. సంక్షేమం, సుపరిపాలన

మిగితా 2వ పేజీలో

## హైదరాబాద్‌లో మెక్ డొనాల్డ్స్ కార్యాలయం



- 2,000 మందికి ఉద్యోగ అవకాశాలు
- మెక్‌డొనాల్డ్స్ కార్పొరేషన్ చైర్మన్ అండ్ సీఈవో క్రిస్ కెంజిన్స్కీతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం
- మెక్‌డొనాల్డ్స్ సంస్థ తెలంగాణ ప్రభుత్వం తో భారీ భాగస్వామ్య ఒప్పందం

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రఖ్యాత అమెరికన్ మల్టీనేషన్ ఫుడ్ చైన్ కంపెనీ మెక్‌డొనాల్డ్స్ కార్పొరేషన్ చైర్మన్ అండ్ సీఈవో క్రిస్ కెంజిన్స్కీతో సమావేశమయ్యారు. చర్చల అనంతరం మెక్‌డొనాల్డ్స్ సంస్థ తెలంగాణ ప్రభుత్వంతో భారీ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. మెక్‌డొనాల్డ్స్ పెట్టుబడుల కోసం దేశంలోని ప్రముఖ నగారాలు పోటీపడినా, హైదరాబాద్ నగరంలోని సానుకూలతలు, ఇక్కడ అందుబాటులో ఉన్న నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, బహుళజాతి కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం తదితర అంశాలను ముఖ్యమంత్రివివరించి, మెక్ డొనాల్డ్స్ సంస్థ తన గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేలా ఒప్పించారు.

గడిచిన 15 నెలల కాలంలో తెలంగాణలో చోటుచేసుకున్న అభివృద్ధి, యువతకు నైపుణ్యతలు నేర్పించడానికి ఇస్తున్న ప్రోత్సాహం, అందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వివరాలను ముఖ్యమంత్రి గారు మెక్‌డొనాల్డ్స్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు.మెక్‌డొనాల్డ్స్ తమ గ్లోబల్ ఆఫీసును ఏర్పాటు చేయడమే కాదు, భారత దేశ వ్యాప్తంగా ఉన్న తమ రెస్టారెంట్ ఆపరేషన్ల కోసం తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నుంచి శిక్షణ పొందినవారిని తీసుకోవాలని సీఎం గారు సూచించారు. మెక్‌డొనాల్డ్స్ ఫుడ్ చైన్‌కు అవసరమయ్యే వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను కూడా ఇక్కడే కొనుగోలు చేసినట్లయితే అది తెలంగాణ వ్యవసాయ అభివృద్ధికి, వ్యవసాయదారులకు లాభదాయకంగా ఉంటుందని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.

హైదరాబాద్ నగరంలో మానవ వనరులు, జీవన ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్న కారణంగానే బెంగళూరును కాదని హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ చైర్మన్, సీఈవో క్రిస్ గారు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటయ్యే మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసు తొలి దశలోనే 2,000 మందికి ఉద్యోగాలను కల్పిస్తుందని, భవిష్యత్తులో మరికొన్ని వేల ఉద్యోగాలకు అవకాశం ఉంటుందని క్రిస్ గారు వివరించారు. మెక్‌డొనల్డ్స్ సంస్థకు తెలంగాణలో ప్రస్తుతం 38 ఔట్‌లెట్లు ఉండగా, రాబోయే కాలంలో ప్రతిఏటా 3 నుంచి 4 కొత్త ఔట్‌లెట్లను.. అది కూడా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో నెలకొప్పడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది ఈ సమావేశంలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ బిజినెస్ ప్రెసిడెంట్ స్కై అండర్సన్ గారు, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బానర్ గారు, జీబీఎస్ హెడ్ దిశాంత్ కైలా గారు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ గారు, సీఎం కార్యదర్శి అజిత్ రెడ్డి గారు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబించే బడ్జెట్

- సీఎం రేవంత్ రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**



ఉభయ సభల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమంపై నిబద్ధతతో కూడిన ప్రజాబడ్జెట్ ఇది అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్ అని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం శుభపరిణామన్నారు. బడ్జెట్ పై బుధవారం రేవంత్ సోషల్ మీడియాలో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ.. మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచిలా ఉందని అన్నారు. సవాళ్లపై సవారీ చేస్తూనే.. రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుందని అన్నారు. ఇదే విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన 72 పేజీల ప్రసంగంలో వివరించినట్లు తెలిపారు. గడిచిన 15 నెలల పాలనలో ప్రధానం గా సంక్షేమ రంగంలో తీసుకున్న చర్య లను

మిగితా 2వ పేజీలో

## ఆరు గ్యారెంటీలు గోవిందా.. గోవిందా..

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**



బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఆరు గ్యారెంటీల ఊసే లేదని కేటీఆర్ విరుచుకుపడ్డారు. శాసనసభ వాయిదా పడిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ రోజు రాష్ట్రంలోని పేదలు, రైతులు, ఆడబిడ్డలు అందరూ కూడా ఆశగా ఎదురు చూశారు. కానీ ఒక్క మాటలో చెప్పాలంటే భట్టి విక్రమార్క సుదీర్ఘ ఉపన్యాసం విన్న తర్వాత మాకు అర్థమైందంటే ఆరు గ్యారెంటీలు గోవిందా గోవిందా అని అర్థమైంది. ఆరు గ్యారెంటీలకు తిలోదకాలు వేశారు, పాతరేశారని స్పష్టంగా అర్థమైంది. ఇది కాంగ్రెస్‌కు రెండో బడ్జెట్. ఈ బడ్జెట్‌ను చూసిన తర్వాత మహిళలు ఆగ్రహం వ్యక్తం

మిగితా 2వ పేజీలో

## హామీల ఎగవేతల బడ్జెట్

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**



అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూస్తే హామీల ఎగవేతల బడ్జెట్ లా ఉందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఇది మొండి చేయి ఇచ్చే బడ్జెట్.. గొప్పలు చెప్పుకొనే బడ్జెట్.. కేవలం 36 వేల కోట్లతో అభివృద్ధి ఎలా సాధ్యమో భట్టి విక్రమార్క చెప్పాలన్నారు. ఈ రాష్ట్రాన్ని దివాలా తీసేలా పెట్టారు అని మండిపడ్డారు. ఆదాయం చరానా.. అప్పు బరానా అన్నట్లు ఉంది.. బడ్జెట్ నిండా అప్పులే ఉన్నాయి.. రాష్ట్ర అప్పులు మరింత పెరిగే సూచికగా ఉంది.. ఇన్ని రకాలుగా అప్పులు చేసిన ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఈ సారి కూడా నిరుద్యోగులకు మొండి చేయి చూపిస్తారని అర్థం అయ్యింది.. మహిళలకు ఇస్తామన్న హామీలు ఎందుకు పొందు పర్చలేదో చెప్పాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.రైతు భరోసాకి నిధులు ఏ రకంగా సరిపోతాయనేది చెప్పాలని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు బడ్జెట్ కేటాయించకపోవడం బాధకరమన్నారు.

మిగితా 2వ పేజీలో

## భూమిపైకి సునీతా విలియమ్స్..



- ఫ్లోరిడా జలాల్లో దిగిన నాసా వ్యోమగాములు
- హూస్టన్ అంతరిక్ష కేంద్రం లో వైద్య పరీక్షలు

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీత విలియమ్స్, బారీ విల్మోర్ ఎట్టకేలకు భూమిపైకి తిరిగి వచ్చారు. స్పేస్ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ మంగళవారం ఐదుగురు వ్యోమగాములను భూమికి తీసుకువచ్చింది. ఐఎస్ఎస్ నుంచి విడిపోయిన డ్రాగన్ క్యాప్సుల్ దాదాపు 17 గంటల పాటు ప్రయాణించి.. ఫ్లోరిడాలోని సముద్రంలో దిగింది. భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ డ్రాగన్ క్రూ నుంచి బయటకు వచ్చిన సందర్భంలో ముఖం లో ఆనందం కనిపించింది. నాసా సిబ్బంది డ్రాగన్ క్రూలో నుంచి వ్యోమగాములను బయటకు తీసి పడవలో తీసుకెళ్లారు.

సునీత విలియమ్స్, బారీ విల్మోర్ కేవలం ఎనిమిది రోజుల మిషన్ కోసం ఐఎస్ఎస్‌కు వెళ్లారు. కానీ బోయింగ్ స్టార్‌లైన్ స్పేస్‌షిప్‌లో సాంకేతిక సమస్యల నేపథ్యంలో ఇద్దరూ తొమ్మిది నెలలు ఐఎస్ఎస్‌లోనే ఉండాల్సి వచ్చింది. అయితే, ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ డ్రాగన్ క్యాపూల్ ధర ఎంత ? సునీత విలియమ్స్ తిరిగి వచ్చిన డ్రాగన్ క్రూలో ఒక్క సీటుకు ఎంత చార్జి వసూలు చేసిందో తెలిస్తే ఆశ్చర్యపోతారు. స్పేస్ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్‌లో ఏడుగురు వ్యోమగాములు ప్రయాణించే సామర్థ్యం ఉంది. ఒక్కో సీటు ధర 55 మిలియన్ డాలర్లు. అంటే భారతీయ కరెన్సీలో అక్షరాలా రూ.476కోట్లు. దీన్ని బట్టి ఎలాన్ మస్క్ కంపెనీ ఎంత సంపాదిస్తుందో అర్థం చేసుకోవచ్చు. కానీ, ఈ ధరను కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ కింద స్పేస్ఎక్స్, నాసా మధ్య ఒప్పందం కుదుర్చుకుంది. నాసా 2014లో కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ కింద స్పేస్ ఎక్స్‌కు 2.6 బిలియన్ డాలర్లకు ఒప్పందం చేసుకుంది.

ఒక మిషన్ ఖర్చు సగటు 400 మిలియన్ డాలర్లు. ప్రస్తుతం ఈ ఖర్చు భారీగా తగ్గింది. స్పేస్ఎక్స్ రాకెట్ సాంకేతికను మెరుగుపరిచింది. 2019లో నాసా ఇన్‌స్పెక్టర్ జనరల్ నివేదిక.. ఒక్కో సీటుకు రూ.476కోట్ల ఖర్చుగా పేర్కొంది. అయితే, స్పేస్క్స్ చాలా తక్కువగానే చార్జీని వసూలు చేస్తున్నది. బోయింగ్ స్టార్‌లైనర్ ఒక్కో సీటుకు 90 మిలియన్స్ వసూలు చేయనుంది. ఇదిలా ఉండగా.. స్పేస్ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్‌ని నిర్మించినప్పటి నుంచి ఇప్పటికీ 46 సార్లు ప్రయోగించారు. డ్రాగన్ క్రూ క్యాప్సూల్ ఐఎస్ఎస్‌కు 42 సార్లు ప్రయాణంచింది. క్రూలో ఏడుగురు ఆస్ట్రోనాట్స్ సీట్లు ఉంటాయి. ప్రపంచంలోనే ఇది తొలి ప్రైవేటు స్పేస్ ఫ్లైట్. వ్యోమగాములతో పాటు సరుకును ఐఎస్ఎస్‌కు తీసుకెళ్తుంది. సాధారణంగా ఇద్దరు నుంచి నలుగురు వ్యోమగాములు ప్రయాణిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో ఏడుగురు ప్రయాణించొచ్చు.



## గద్దర్ అవార్డులకు నేటి నుంచి దరఖాస్తులు

- మధ్యాహ్నం 3 గంటల వరకు దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని వెల్లడి
- 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు దరఖాస్తులను స్వీకరణ
- ఫీచర్ ఫిల్మ్ ఎంట్రీ ఫీజు రూ. 11,800

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

గద్దర్ అవార్డులకు సంబంధించిన దరఖాస్తులు గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు వెల్లడించింది. ఫీచర్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, బుక్స్-క్రిటిక్స్ విభాగాల్లో దరఖాస్తులను ఆహ్వానించింది. 'ది మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్' పేరిట చెక్ లేదా డీడీ ద్వారా రుసుం చెల్లించాలని పేర్కొంది. ఎంట్రీ, దరఖాస్తు రుసుం వివరాలు ఇలా ఉన్నాయి. ఫీచర్ ఫిల్మ్ ఎంట్రీ ఫీజు రూ. 11,800, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ రూ. 3,450, బుక్స్ అండ్ క్రిటిక్స్ రూ. 2,360, అన్ని విభాగాల్లో అప్లికేషన్లకు ఫీజు జీఎస్టీతో కలిపి రూ. 5,900గా నిర్ణయించింది. పైన పేర్కొన్న ఎంట్రీ ఫీజులు జీఎస్టీతో కలిపి ఉన్నాయి.

## 'ఫోన్‌పే' తరహాలో 'గ్రామ్‌పే'..

**ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు..**

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**




డిజిటల్ ఆర్థిక సమగ్రతను మరింత విస్తరించే దిశగా, తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, శాసన వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్ బాబు గ్రామ్‌పే ను అధికారికంగా ప్రారంభించారు. సెమీ-అర్బన్, గ్రామీణ భారతదేశంలోని లక్షలాది మందికి ఆర్థిక సేవలను అందించడానికి వీయోనా ఫిన్‌టెక్ గ్రామ్ పేను అభివృద్ధి చేసింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. డిజిటల్ ఆర్థిక వ్యవస్థను విస్తరించేందుకు సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. "గ్రామ్‌పే భారతదేశ డిజిటల్, ఆర్థిక సమగ్రత లక్ష్యానికి దారితీసే విప్లవాత్మక ఆవిష్కరణ. డిజిటల్ చెల్లింపులు, గ్రామీణ వాణిజ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా, గ్రామీణ ప్రజలకు ఆర్థిక సేవలు చేరువ కావడం మాత్రమే కాకుండా, అవి వారికి హక్కుగా మారతాయి," అని ఆయన అన్నారు.

## గేట్ ఫలితాలు విడుదల

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం అధికారులు ఫలితాలను విడుదల చేశారు. పరీక్ష రాసిన అభ్యర్థులు ఈ వెబ్‌సైట్‌లో https://goaps.iitr.ac.in/login ఫలితాలు తెలుసుకోవచ్చు.గేట్ పరీక్షను ఐఐటీ రూర్కీ నిర్వహించిన సంగతి అందరికీ తెలిసిందే. దేశవ్యాప్తంగా మొత్తం 8.37 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. సుమారు 80శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఫిబ్రవరి 1, 2, 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించారు. స్కోరు కార్డులు మార్చి 28నుంచి మే 31వరకు డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. డౌన్‌లోడ్ ఆలస్యం చేస్తే రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఎంటెక్ పీహెచ్‌డీకోర్సుల్లో ప్రవేశాలకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు.

# తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

అనే మూడు అంశాలతో తెలంగాణ నమూనా, నేడు దేశం మొత్తానికే ఆదర్శంగా నిలిచే విధంగా కృషి చేస్తున్నాము. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే గత పాలకులు సృష్టించిన సవాళ్లన్నింటినీ ఎదుర్కొని మా ప్రభుత్వం పరిపాలనా సత్తాను చాటుకుంది. అయితే, అదే సమయంలో లోక్ సభఎన్నికలు రావడంతో, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అభివృద్ధి పనులకు కొంత విరామం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల సాధనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో "తెలంగాణ రైజింగ్ 2050" అనే ప్రణాళికతో మా పాలనని ముందుకు నడిపిస్తున్నాం. ఈ రోజు మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణం 200 బిలియన్ డాలర్లు. రాబోయే పదేళ్ల కాలంలో దీనిని ఐదు రెట్లు అభివృద్ధి చేసి 1000 బిలియన్ డాలర్ (ట్రిలియన్-డాలర్) వ్యవస్థగా రూపాంతరం చెందే దిశగా మా కార్యాచరణ ఉంటుంది.

హైదరాబాద్ మహా నగరంలో రవాణా, మౌలిక సదుపాయాల విస్తరణ, పర్యావరణ పరిరక్షణ మరియు సాంకేతిక అభివృద్ధి ప్రధానాంశాలుగా అంతర్జాతీయ స్థాయిలో ఒక గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నాం. దీనిలో భాగంగా హైదరాబాద్ ని కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దడానికి మూసీ నదీ పునరుద్ధరణ ప్రాజెక్టు ప్రారంభించాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు క్లీన్ ఎనర్జీ. సుస్థిర అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు "మెగా మాస్టర్ ప్లాన్ 2050"ని రూపొందించాం. దీని కోసం సౌర, పవన ఇంధన ప్రాజెక్టుల స్థాపనను ప్రోత్సహిస్తున్నాం.ప్రతీ పౌరుడికి మెరుగైన వైద్యం అందించడానికి, ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి, మెడికల్ కాలేజీల ఏర్పాటుకు భారీ స్థాయిలో కేటాయింపులు చేసాం. సమాజ పురోగతికి కీలకంగా మారిన విద్యా వ్యవస్థను పటిష్టపరచడంతో పాటు, డిజిటల్ విద్యను పెంపొందించి, పాఠశాలలకు మౌలిక సదుపాయాలను కల్పించాం. వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్కాలర్షిప్లను అందిస్తున్నాం.

రైతుల సంక్షేమమే ప్రాధాన్యంగా పనిచేసే మా ప్రభుత్వం రైతాంగానికి ఎప్పటికప్పుడు స్వల్పకాలిక, దీర్ఘకాలి ?? అందిస్తూనే ఆధునిక వ్యవసాయ విధానాలను ప్రోత్సహించేందుకు సబ్సిడీలు, ప్రత్యేక ఇన్సెంటివ్ లను అందిస్తుంది. మార్కెట్లో సరైన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, మార్కెట్ యార్డుల్లో రైతుల కోసం అనేక సదుపాయాలను కూడా కల్పిస్తున్నాం.

12. "నీకు కనిపించిన బలహీనుడైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో. నువ్వు తీసుకున్న చర్య అతనికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వు ప్రశ్నించుకో" - మహాత్మగాంది వారి మాటలే మాకు స్ఫూర్తి మంత్రం. నిరుపేదల కోసం, బలహీన వర్గాల కోసం మేము తీసుకున్న ప్రతి చర్య వెనుక ఉన్న ఆలోచన ఇదే. అభివృద్ధి ఫలాలు సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి చేర్చే లక్ష్యంతో అభివృద్ధి మరియు సంక్షేమ రంగాలకు తగినన్ని నిధులను ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదిస్తున్నాం.

రాష్ట్ర ఆర్థిక స్థితి:

13. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా వస్తున్న మార్పుల ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధిని సాధిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, తెలంగాణ స్థూల రాష్ట్ర ఉత్పత్తి (%+ూణా%) ప్రస్తుత ధరల ప్రకారం, పదహారు లక్షల పన్నెండు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది కోట్ల రూపాయలు (16,12,579 కోట్లు). గత సంవత్సరంతో పోలిస్తే వృద్ధిరేటు 10.1 శాతంగా నమోదు అయ్యింది. ఇదే సమయంలో, దేశ %+ఞూ% మూడు కోట్ల ముప్పై ఒక్క లక్షల మూడు వేల రెండు వందల పదిహేను కోట్ల రూపాయలు (3,31,03,215 కోట్లు) కాగా, వృద్ధిరేటు 9.9 శాతంగా ఉంది.

**తలసరి ఆదాయం:**

2024-25 ఆర్థిక సంవత్సరంలో, ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం మూడు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఏడు వందల యాభై ఒక రూపాయలు (రూ.3,79,751) కాగా, వృద్ధి రేటు 9.6 శాతం. దేశ తలసరి ఆదాయం రెండు లక్షల ఐదువేల ఐదు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు (రూ.2,05,579) కాగా వృద్ధి రేటు 8.8 శాతం. దేశ తలసరి ఆదాయంతో పోల్చితే తెలంగాణ తలసరి ఆదాయం ఒక లక్షా డెబ్బై నాలుగు వేల ఒక వంద డెబ్బై రెండు రూపాయలు ( 1,74,172),

**వివిధ రంగాలలో వృద్ధి రేటు:**

2024-25లో తెలంగాణ జోడింప బడిన స్థూల విలువలో (%+ూవాూ%) సేవా రంగం 66.3 శాతం, పారిశ్రామిక రంగం 16.4 శాతం, మరియు వ్యవసాయ, అనుబంధ రంగా లు 17.3 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

వ్యవసాయ, అనుబంధ రంగాలు జీఎస్డీపీలో తక్కువ వాటా కలిగి ఉన్నప్పటికీ, రాష్ట్ర మొత్తం శ్రామిక రంగంలో 42.7 శాతం మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఉచిత కరెంట్, రైతు భరోసా, పంట రుణ మాఫీ, నీటి పారుదల ప్రాజెక్టులపై పెట్టుబడులు వంటి ప్రభుత్వ పథకాలు రైతాంగానికి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయి. అదే సమయంలో వ్యవసాయ రంగాన్ని పటిష్టవంతం చేసేందుకుగాను, పండ్ల తోటలు, పశు సంరక్షణ, చేపల పెంపకం వంటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నాం.

రాష్ట్ర పరిశ్రమలు 22.5 శాతం మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. "చైనా ం1" వ్యూహాన్ని అవలంభించడం ద్వారా తెలంగాణను ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక శక్తి రంగాలలో గ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. పరిశ్రమల కారిడార్లు, ప్రత్యేక ఆర్థిక మండళ్ళ అభివృద్ధి, మరిన్ని పెట్టుబడులను ఆకర్షించి, ఉద్యోగ అవకాశాలను పెంపొందించడానికి తోడ్పడతాయి. తద్వారా, ఆర్థిక వ్యవస్థ మరింత స్థిరంగా, వేగంగా అభివృద్ధి చెందుతుంది.

రాష్ట్రంలో సేవా రంగం అత్యధిక క్రొత్త ఉపాధి కల్పించే దిశగా కొనసాగుతోంది. ఇది మొత్తం శ్రామిక రంగంలో 34.8 శాతం వాటాను కలిగి ఉంది. హైదరాబాద్ నగరం ఐటీ రంగంలో అగ్రగామిగా, ముఖ్యంగా సాఫ్ట్వేర్ సేవలు, ఫిస్టిక్, లాజిస్టిక్స్, పర్యాటకం వంటి రంగాలలో ఉపాధి వృద్ధికి ప్రధానంగా దోహదపడుతోంది. తెలంగాణ లో శ్రామికశక్తి 68.7 శాతం ఉండగా, దేశీయ సగటు 64.3 శాతం మాత్రమే ఉంది. దీనిలో, మహిళల ఉపాధి శాతం 52.7 శాతం ఉండగా, ఇది దేశ సగటు 45.2 శాతం కంటే అధికం. మహిళలు మరియు వెనుకబడిన వర్గాలకు తెలంగాణ ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎంతగా విజయవంతమయ్యిందో ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘానికి సమగ్ర నివేదికను సమర్పించింది. ఇందులో కేంద్ర పన్నుల పంపిణీలో రాష్ట్రాలకు న్యాయమైన వాటా కల్పించాలని, అలాగే రుణ స్థిరత్వం, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు మరింత ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న సెస్సులు, అదనపు చార్జీల వల్ల రాష్ట్రాలకు వస్తున్న ఆదాయం గణనీయంగా తగ్గుతుంది అన్న విషయాన్ని కమీషన్ కు వివరించాం. ప్రస్తుతం రాష్ట్రాలకు ఇస్తున్న 41 శాతం పన్నుల వాటాను 50 శాతానికి పెంచాలని ప్రతిపాదించడం జరిగింది. తెలంగాణతో సహా దక్షిణాది రాష్ట్రాలకు పన్నుల పంపిణీలో తగ్గుతున్న వాటాపై ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. తెలంగాణకు 14వ ఆర్థిక సంఘం ద్వారా 2.437 శాతం నిధుల పంపిణీ జరిగితే, 15వ ఆర్థిక సంఘం కాలంలో ఇది 2.102 శాతానికి తగ్గింది. అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు తక్కువ నిధులు కేటాయించడం అన్యాయమని, దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించే విధంగా పన్నుల పంపిణీ విధానాన్ని మరింత హేతుబద్ధంగా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం సమాంతర పన్నుల పంపిణీ సూత్రంలో సంస్కరణలు తీసుకురావాలని సూచించింది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న "తలసరి ఆదాయ దూరం" అనే ప్రాతిపదిక ప్రాధాన్యతను తగ్గించి, జీఎస్డీపీకి 50 శాతం వెయిటేజిని ఇవ్వాలని కోరింది. దేశ ఆర్థిక వృద్ధికి గణనీయంగా సహకరి 10/72 మరింత హేతుబద్ధంగా వనరులను అందించడం ద్వారా దేశ అభివృద్ధిది ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సూచన ప్రతిపాదించబడింది. మన న్యాయమైన వాటాను సాధించడంతో పాటు, ఆర్థిక వనరులను సద్వినియోగం చేసుకుని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.

మేము ప్రవేశపెట్టిన అభయ హస్తంలోని ప్రతి అంశం సామాన్య ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని రూపుదిద్దుకొన్నవే. ఒక నిరుపేద తన రోజువారి జీవితంలో ఏ కనీస సదుపాయాలు ఉండాలని కోరుకుంటాడో వాటినన్నీ అభయహస్తంలో భాగంగా చేర్చడం జరిగింది. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత క్రింద పింఛన్ల పంపిణీ వంటి పలు పథకాలను ప్రభుత్వం ఇప్పటికే సమర్థవంతంగా అమలు చేస్తోంది.మన ఆడబిడ్డలు పనికి వెళ్లాలన్నా, చదువుకోవడానికి బడికి వెళ్లాలన్నా లేదా మొక్కు తీర్చుకోవడానికి ఓ గుడికి వెళ్లాలన్నా వారు ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించకుండా వెళ్లడానికి, మహాలక్ష్మి పథకం క్రింద 2023, డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించాం. నేటి వరకు 7,227 బస్సుల్లో 149.63 కోట్ల ఉచిత ప్రయాణాలు మ దీని ద్వారా ఐదు వేల ఐదు కోట్ల తొంబై ఐదు లక్షల రూపాయలు (5005.95 కోట్లు) మహిళలకు ఆదా అయ్యింది. ప్రారంభ దశలో సాధారణ బస్సులలో 69 శాతంగా ఉన్న %క్ష్మజ% ఆక్యుపెన్సీ రేషియో 94 శాతానికి పెరిగింది. మహాలక్ష్మి ప్రత్యేక బస్సులలో ఈ ఆక్యుపెన్సీ రేషియో 100 శాతంగా నమోదవుతూ ఉంది. దీనివల్ల %క్ష్మజ% ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడింది. బస్సుల సంఖ్యను పెంచడమే కాకుండా, 6,400 మంది ఉద్యోగులను ఇప్పటికే అదనంగా నియమించడం జరిగింది. ప్రభుత్వం ఈ పథకం అమలుకు, %క్ష్మజ% కి క్రమం తప్పకుండా నిధులు చెల్లిస్తూ ఉంది.

మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలకు గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకే పంపిణీ చేస్తున్నాం. ఈ పథకం ద్వారా 43 లక్షల కుటుంబాలకు లబ్దిచేకూరుతూ ఉంది. లబ్దిదారులు ఉపయోగించిన సిలిండర్లకు సబ్సిడీ క్రింద రాష్ట్ర ప్రభుత్వం నాలుగు వందల ముప్పై మూడు కోట్ల ఇరవై లక్షల రూపాయలు (433.20 కోట్లు) చెల్లించింది. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న వారికి ఉచిత విద్యుత్ ను అందిస్తున్నాము. ఈ పథకం క్రింద 50 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

## జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ కార్మికులు విధుల్లో చేరడానికి సర్క్యులర్ విడుదల

**బలగం టీవి, హైదరాబాద్**

అనారోగ్య, వ్యక్తిగత సమస్యల కారణంగా గైర్హాజరైన సుమారు 1,500 మంది జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ కార్మికులను హాజరు పట్టీ నుండి జీహెచ్ఎంసీ యాజమాన్యం తొలగించిన విషయం తెలిసిందే. సహేతుకమైన కారణాలతో గైర్హాజరైన వారందర్నీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏడాది కాలంగా జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో అనేక ఆందోళనా కార్యక్రమాలను కార్మికులు నిర్వహించారు. జీహెచ్ఎంసీ కమిషనర్, అడిషనల్ కమిషనర్ (హెల్త్&శానిటేషన్)లకు యూనియన్ నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఫలితంగా జీహెచ్ఎంసీ యాజమాన్యం ప్రొసీడింగ్స్ నెం.జు-371012/శానిటేషన్/జిహెచ్ఎంసి/2025 సర్క్యులర్ను విడుదల చేసింది. పోరాడి సర్క్యులర్ సాధించిన పారిశుధ్య కార్మికులకు తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు భాస్కర్ అభినందనలు తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆ సర్క్యులర్ను మినహాయింపులు లేకుండా అమలు చేయాలని కోరారు.

## సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబించే బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

సమగ్రంగా వివరిస్తూ భవిష్యత్తు ప్రణాళిక బడ్జెట్లో ఆవిష్కరించినట్లు నెల్లడించారు. అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపె ట్టిన భట్టి విక్రమార్కకు.. మండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబుకు రేవంత్ అభినందనలు తెలిపారు.

## ఆరు గ్యారెంటీలు గోవిందా.. గోవిందా..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. రూ. 2500 నూరు రోజుల్లో ఇస్తామని ఓట్లు వేయించుకుని గెలిచి.. ఇప్పుడు మమ్మల్ని మోసం చేస్తున్నారని మహిళలు మండిపడుతున్నారు. మహిళలు నిరాశలో ఉన్నారు. 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి పెద్ద మనషులు మోసం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్లో 420 హామీలు గురించి కూడా ప్రస్తావించలేదు. ఆరు గ్యారెంటీలు, నూరు రోజులు అని సొల్లు పురాణం చెప్పి అఫిడవిట్లు రాసి.. ఇవి భగవద్గీతతో సమానం అని అబద్దాలతో ఓట్లు వేయించుకుని వాటికి ఇవాళ పాతరేశారు. ఒక్క హామీ కూడా అమలు కాలేదు. తులం బంగారం దిక్కు లేదు.. మహాలక్ష్మికి దిక్కు లేదు. పెన్షన్లకు పాతరేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో నేతన్నలకు పెద్దపీట వేస్తూ రూ. 1200 కోట్ల బడ్జెట్ పెడితే.. ఇవాళ రూ. 370 కోట్లకే పరిమితమైపోయింది. ఆటో డ్రైవర్లు 100 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారు. వారికి చెప్పిన ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు గురించి అతిగతి లేదు. వారి గురించి ఒక్క మాట లేదు. స్విగ్గీ, జొమాటో, ఇతర యాప్స్ ద్వారా ఫుడ్ డెలివరీ చేసే బాయ్స్కు గిగ్ వర్కర్స్ బోర్డు పెడుతామని చెప్పి మోసం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేసి 73 శాతం ఫిట్మెంట్ ఇచ్చారు. వారికి ఇంకా ఎక్కువ మేలు, న్యాయం చేస్తామన్నారు. వారి గురించి ఒక్క మాట కూడా బడ్జెట్లో చెప్పలేదు. పీఆర్సీ, డీఏల గురించి ప్రస్తావించలేదు. ఆడబిడ్డలకు తీరని తీవ్రమైన అన్యాయం జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బలహీన వర్గాల సోదరులకు ద్రోహం చేశారు. యాదవ సోదరులకు గొర్రెలు ఇస్తామని నమ్మబలికి వారి ప్రస్తావనే లేదు. ఆ పథకం ఊసే లేదు. అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షలు ఇస్తామన్నారు.. కానీ దళితులకు వెన్నుపోటు పొడిచారు. కనీసం మాట కూడా ప్రస్తావించలేదు. దళిత, గిరిజన సోదరులను మోసం చేశారు. అధికారంలోకి రాగానే తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలని రాహుల్ అన్నారు.. ఇవాళ నిరుద్యోగుల గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి రాష్ట్రంలోని నిరుద్యోగులు నవ్వుతున్నారు. కేసీఆర్ ఉద్యోగాలు ఇస్తే.. కాగితాలు ఇచ్చిన సన్నాసులు మీరు. 2 లక్షల ఉద్యోగాల గురించి డిమాండ్ చేస్తున్నా.. దరమ్ముంటే రా రాహుల్ గాంధీ.. అశోక్ నగర్కు రా.. చర్చ పెట్టి ఉద్యోగాల భర్తీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. నిరుద్యోగ భృతి, యువ వికాసం అన్నారు. వీటి గురించి ఒక్క మాట లేదు. విద్యాభరోసా కార్డు గురించి ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలను నిర్వహించలేని అసమర్థులు వీరు.. 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే నివారించలేని వారు.. కొత్త స్కూల్స్ కడుతామని బిల్డప్స్ ఇస్తున్నారు.. సిగ్గు పడాలని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

## హామీల ఎగవేతల బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

రైతులను మోసం చేసేలా ఉంది ఈ బడ్జెట్.. రైతులకు ఇచ్చిన హామీలు 42 వేల కోట్లు అవసరం.. అది ఎక్కడా బడ్జెట్ లో పెట్టకపోవడం చూస్తే.. మరోసారి రైతులను మోసం చేయబోతున్నారని అర్థం అవుతుందన్నారు. బీసీ సబ్ ప్లాన్ ప్రకారం

బడ్జెట్ ప్రవేశ పెట్టకపోవడం ఎలా అని ప్రశ్నించారు. మైనారిటీలతో పోల్చుకుంటే 16 వేల కోట్లు బీసీలకు ఇవ్వాల్సి వస్తుందన్నారు. కానీ, 11 వేల కోట్లు మాత్రమే కేటాయించారంటే మైనారిటీలపై ఉన్న ప్రేమ బీసీల మీద లేదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. హామీలు ఇచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డిపై చీటింగ్ కేసు పెట్టాలని అన్నారు.

## 'బడ్జెట్ జూటా బడ్జెట్'

**బలగం టీవి, హైదరాబాద్**

అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ జూటా బడ్జెట్ అంటూ మాజీ మంత్రి హరీశ్రావు విమర్శించారు. ఈ బడ్జెట్తో కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయతను కోల్పోయిందన్నారు. రాష్ట్ర బడ్జెట్పై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. బడ్జెట్లో అబద్ధాలు, అతిశయోక్తులు తప్ప ఏమీ లేవని.. ఎన్నికల ముందు అన్ని చేస్తాం.. అధికారంలోకి రాగానే ఏమి చెయ్యమనే మాదిరి ఈ బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు.ఈ బడ్జెట్తో కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయతను కోల్పో యిందన్నారు. బడ్జెట్లో అబద్ధాలు, అతిశయోక్తులు తప్ప ఏమీ లేవని.. ఎన్నికల ముందు అన్ని చేస్తాం.. అధికారంలోకి రాగానే ఏమి చెయ్యమనే మాదిరి ఈ బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు. ఎన్నికల ముందు ఏం అడిగితే అది ఇస్తామని హామీ ఇచ్చారని.. రేవంత్రెడ్డి బయట, అసెంబ్లీలో అబద్ధాలే మాట్లాడుతున్నారన్నారు. బడ్జెట్లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణం ఇస్తున్నారని.. రూ.20వేల కోట్లు ఇచ్చినం అంటున్నారన్నారి ఆరోపించారు. గతేడాది వచ్చే ఏడాది లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తం అన్నారని, మొత్తం వర్తిస్తదా అంటే లేదు 5లక్ష వరకే వర్తిస్తది అని జీవో 27 ప్రకారం అని అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారని గుర్తు చేశారు.



## ఆర్టీసీ కార్గో ద్వారా భద్రాద్రి కళ్యాణ తలంబ్రాలు..

**బలగం టీవీ , సిరిసిల్ల**

శ్రీరామనవమి సందర్బంగా భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్రుల కళ్యాణం తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో ద్వారా అందచేస్తామని సిరిసిల్ల ఆర్ టీ సీ డిపో మేనేజర్ ప్రకాష్ రావు అన్నారు .బుధవారం సిరిసిల్ల బస్ స్టేషన్ లో తలంబ్రాల బుకింగ్ రశీదు పుస్తకాలను ఆవిష్కరించినారు.ఈ సందర్బంగా డిపో మేనేజర్ ప్రకాష్ రావు మాట్లాడుతూ కల్యాణ తలంబ్రాలు బుకింగ్ కోసం భక్తులు సిరిసిల్ల బస్టాండ్ ల లోని కార్గో కార్యాలయం లో మరియు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వద్ద,ఏజెంట్ ల వద్ద 151/- లు చెల్లించి బుకింగ్ రసీదును పొందాలనిఅన్నారు . కళ్యాణ అనంతరం భక్తుల ఇండ్లకు తలంబ్రాలను అందజేస్తామని,స్వామివారి కల్యాణానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని శ్రీరాముడి ఆశీస్సులను పొందాలనిఅన్నారు . తలంబ్రాలు బుకింగ్ కోసం 9154298576,9154298577,9492448189 నెంబర్లను సంప్రదించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కార్గో సిబ్బంది,ఉద్యోగులు పాల్గొన్నారు



## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ సంఘం నాయకులు

**బలగం టీవీ ,,తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ తో పాటు నాయకులు సిరిసిల్ల ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బాల్ రెడ్డి,బోయినపల్లి మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, గాధగోని సాగర్ గౌడ్ లు ఎస్పీని శాలువాతో సత్కరించి సన్మానించారు.



## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి కలెక్టర్ సాయం..

**-రూ. 50 వేల చెక్కు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల**

అగ్ని ప్రమాదంలో ఇల్లు, సామాగ్రి కాలిపోయిన బాధిత కుటుంబానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అండగా నిలిచారు. ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండా కు చెందిన ఏ. కైక పూరి గుడిసె మంగళవారం రాత్రి విద్యుత్ ప్రమాదంలో కాలిపోయింది. దీంతో ఇంట్లోని వంట సామగ్రి, బియ్యం కూలర్ ఇతర సామాగ్రి కాలి, పాడైపోయాయి. తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలిసి విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బాధిత కుటుంబానికి రూ. 50 వేల చెక్కు ను అందజేశారు. తమను ఆదుకున్న కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎండుతున్న పంట పొలాలు..

- అందని సాగునీరు
- సాగునీరు అందజేయాలని రైతుల డిమాండ్.



**బలగం టీవీ , గంభీరావుపేట :**

ఎగువ వ మానేరు 7 నెంబర్ కాలువ కింద సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాల్లో రైతులను నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లారెడ్డిపేట గ్రామంలో ఎగువ మానేరు ఏదో నెంబర్ కాల్వ కింద సుమారు 300 ఎకరాల ఆయకట్ట ఉన్నదని అన్నారు.చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతాయని ఆశతో వరి పంట సాగు చేశామని,వరి పంట చేతికి వచ్చే సమయానికి సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయి, బీటలు పారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అప్పులు తెచ్చి వేలకు వేలు పెట్టుబడి పెట్టామని, వరి పంట మధ్యలోనే ఎండిపోతే మా బతుకులు ఏమి కావాలని కన్నీటి పర్వతమయ్యారు. ఎగువ నీరులో పుష్కలంగా సాగునీరు ఉన్న 7 వ నెంబర్ కాలువ కింద చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదని, ఇప్పటికైనా అధికారులు చివరి ఆయకట్టువరకు సాగునీటి అందించాలని, ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు.



# మిషన్ భగీరథ నీటీ సరఫరాలో ఆటంకాలు ఉండవద్దు..

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**బలగం టీవీ ,వేములవాడ**

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఆటంకాలు ఉండకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారుల ను ఆదేశించారు. బుధవారం అగ్రహారం సమీపం లోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, ల్యాబ్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుండి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రోజూ రెండు సార్లు జిల్లాలోని ఓహెచ్ ఎస్ ఆర్ లను మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ నింపాలన్నారు. నీటి నాణ్యతను ప్రతి రోజూ నాలుగు సార్లు పరిశీలించాలని,జిల్లాలో ఏఏ గ్రామాలకు త్రాగునీరు వెళ్లడం లేదు అనే విషయం పూర్తిగా తెలుసుకోవాలన్నారు. ఈ తనిఖీలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజినీర్లు జానకి, శేఖర్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి..



- రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి

**బలగం టీవీ , సిరిసిల్ల**

రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రె డ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సిరిసిల్ల లో జిల్లా రె డ్డిసంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి రెడ్డి బిడ్డ సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం హర్షనీయమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద రెడ్డిలను దృష్టిలో పెట్టుకొని పది వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో పేద రెడ్డి లకు దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలనిఅన్నారు. తీన్మార్ మల్లన్న రెడ్డిల పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని,లేనిచో అతనిపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు- ఎగుమామిడి కృష్ణారెడ్డి, గుల్లపల్లి నరసింహారెడ్డి,డబ్బు తిరుపతి రెడ్డి,గడ్డమీద ప్రసాద్ రెడ్డి, కూతురు వెంకట్ రెడ్డి, లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు- మడుపు ప్రమోద రెడ్డి,మహిళా సంయుక్త కార్యదర్శి - దుంద్ర జలజా రెడ్డి,సంయుక్త కార్యదర్శులు తిరుపతిరెడ్డి,ఏమిరెడ్డి కనకా రెడ్డి, జువ్వెంతుల లక్ష్మారెడ్డి,మంద బాల్ రెడ్డి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ- భీమ నీలిమారెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్- మడుపు ప్రేమ్ సాగర్ రెడ్డి,కంకణాల శ్రీనివాస్ రెడ్డి, కంది భాస్కర్ రెడ్డి, కరెడ్ల మల్లారెడ్డి, అబ్బాడి తిరుపతిరెడ్డి,ప్రచార కార్యదర్శి - బిచ్చాలరాజి రెడ్డి పాల్గొన్నారు..

## టీ20 ర్యాంకింగ్స్ విడుదల

- దుమ్మురేపిన భారత బ్యాటర్లు
- తొలి ఐదు బ్యాటర్లలో ముగ్గురు మనోళ్లే..



**బలగం టీవీ, హైదరాబాద్**

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌బుధవారం టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. టీమిండియా యువ సంచలన బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ బ్యాట్స్‌మెన్ ర్యాకింగ్స్‌లో రెండోస్థానాన్ని నిలబెటుకున్నాడు. టీమిండియా బ్యాటర్ తిలక్ వర్మ, టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. 856 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్) 815 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ 829, తిలక్ వర్మ 804, సూర్యకుమార్ ఖాతాల్లో 739 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి.

ఇక బౌలర్ల ర్యాకింగ్స్‌లో వెస్టిండీస్‌కు చెందిన అకిల్ హుస్సేన్ 707 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి 706 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ 705 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. వానిందు హసరంగా (శ్రీలంక) 700 పాయింట్లతో నాలుగు, ఆడమ్ జంపా (ఆస్ట్రేలియా) 694 పాయింట్లతో ఐదోస్థానంలో కొనసాగుతున్నాడు. టీమిండియా ప్లేయర్ రవి బిష్ణోయ్ 674 పాయింట్లతో ఆరోస్థానంలో ఉన్నాడు. లెఫ్టార్మ్ ఫాస్ట్‌బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ 653 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు.




## 'ఓం నమః శివాయ' గ్లింప్స్ విడుదల

**బలగం టీవీ, హైదరాబాద్**

పద్మశ్రీ పురస్కార గ్రహీత కలెక్షన్ కింగ్ డాక్టర్ మోహన్ బాబు పుట్టినరోజు నేడు (మార్చి 19). ఆయన బర్త్ డే స్పెషల్ కింద కన్నప్ప సినిమా నుంచి ఆయన క్యారెక్టర్ మహాదేవశాస్త్రి పరిచయ గీతం ఓం నమః శివాయ గ్లింప్స్ విడుదల చేశారు. విష్ణు మంచు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాలో హిందీ తమిళ కన్నడ తెలుగు మలయాళ భాషలకు చెందిన పలువురు అగ్ర నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విష్ణు తండ్రి, లెజెండరీ నటుడు మోహన్ బాబు మహదేవ శాస్త్రి పాత్రను చేస్తున్నారు. ఆ పాత్రకు సంబంధించిన పరిచయ గీతం 'ఓం నమః శివాయ'ను శంకర్ మహదేవన్ ఆలపించారు. ఆ గ్లింప్స్‌లో 'ఢమ ఢమ ఢమ ఢమ విస్ఫులింగ.. ధిమి ధిమి ధిమి ధిమి ఆత్మలింగ' అంటూ సాగే లిరికల్ సాంగ్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. అందులో మోహన్ బాబు మహాదేవ శాస్త్రిగా పవర్ ఫుల్ లుక్కులో కనిపించి అదరగొట్టేశాడు. ఈ గ్లింప్స్ ను ఒకేసారి 5భాషల్లో రిలీజ్ చేశారు. ఇలా రిలీజ్ చేశారో లేదో అలా సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చేసింది.

## నేడు "లూసిఫెర్ 2" ట్రైలర్ విడుదల


**బలగం టీవీ, హైదరాబాద్**




మళయాళ సినిమా నుంచి రిలీజ్ కి రాబోతున్న చిత్రం లూసిఫెర్ సీక్వెల్ ఎంపురాన్ కోసం అందరికీ తెలిసిందే. మోహన్ లాల్ హీరోగా నటుడు పృథ్వీ రాజ్ సుకుమారన్ తెరకెక్కించిన లూసిఫెర్ కి సీక్వెల్ గా గ్రాండ్ ఎలిమెంట్స్ తో మేకర్స్ ఈ చిత్రాన్ని ప్లాన్ చేసుకున్నారు. మరి ఈ చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఈ సినిమా ట్రైలర్ పై ఇపుడు మేకర్స్ సాలిడ్ అప్డేట్ అందించారు. టీజర్ తో మంచి ఆసక్తి రేపిన ఈ చిత్రం ఇపుడు ట్రైలర్ తో అలరించేందుకు ఈ మార్చ్ మార్చ్ 20 మధ్యాహ్నం 1 గంట 8 నిమిషాలకి వచ్చేందుకు సిద్ధం అయ్యింది. మరి పాన్ ఇండియా లెవెల్లో వచ్చే ఈ ట్రైలర్ ఎలా ఉంటుందో చూడాలి. ప్రస్తుతం మేకర్స్ ప్రతీ పనిని పక్కా ప్లాన్ తో తీసుకెళ్తున్నారు. ఇక రేపు వచ్చే ట్రైలర్ ఎలా ఉంటుందో చూడాలి. మరి ఈ సినిమాకి దీపక్ దేవ్ సంగీతం అందిస్తుండగా మార్చ్ 27న గ్రాండ్ గా ఈ చిత్రం రాబోతుంది. తెలుగులో ఈ చిత్రాన్ని దిల్ రాజు బ్యానర్ పై రిలీజ్ చేస్తున్నారు.

# ఐపీఎల్ ప్రారంభోత్సవంలో బాలీవుడ్ స్టార్లు





**బలగం టీవీ, హైదరాబాద్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ నెల 22న ఈడెన్ గార్డెన్స్ లో కేకేఆర్, ఆర్సీబీ మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో 18వ సీజన్‌కు తెరలేవనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు ఈడెన్ గార్డెన్స్ లో ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ బాడీ నిర్ణయించాయి. ఈ మెగా ఈవెంట్‌లో బాలీవుడ్ బడా స్టార్లు మెరవనున్నారని తెలుస్తోంది. బాలీవుడ్ నుంచి సల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్, సంజయ్ దత్, విక్కీ కౌశల్, వరుణ్ ధావన్, దిశా పటానీ, శ్రద్ధా కపూర్ రానున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. అలాగే ప్రముఖ సింగర్లు అరిజిత్ సింగ్, శ్రేయా ఘోషల్ సంగీత ప్రదర్శనలు కూడా ఉంటాయని తెలుస్తోంది. పంజాబ్ స్టార్ ర్యాపర్ కరణ్ ఔజ్లా ప్రత్యేక షో చేయనున్నారని సమాచారం. ఆరంభ వేడుకల్లో వీరు ప్రత్యేక ప్రదర్శనతో అభిమానులను ఉర్రూతలూగించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. స్టార్ ప్రదర్శనలతో పాటు, అనేక ఇతర కార్యక్రమాలు కూడా అట్టహాసంగా నిర్వహించేందుకు బీసీసీఐ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

## బీసీసీఐ ఫ్యామిలీ రూల్‌ను పాటించాల్సిందే..




**బలగం టీవీ, హైదరాబాద్**

బీసీసీఐ పెట్టిన ఫ్యామిలీ రూల్ పై గత కొద్ది రోజులుగా తీవ్ర చర్చ సాగుతోన్న సంగతి తెలిసిందే. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఈ నిబంధనపై వ్యతిరేకంగా మాట్లాడడంతో.. ఈ రూల్ మరింత చర్చనీయాంశంగా మారింది. దీంతో బీసీసీఐ.. ఈ నిబంధన విషయంలో కొన్ని మార్పులు చేసి ప్లేయర్స్ కు అనుకూలంగా వెసులుబాటు కల్పిస్తుందని కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. ఈ క్రమంలోనే తాజాగా దీనిపై బీసీసీఐ కార్యదర్శి దేవ్‌దత్ సైకియా మరోసారి స్పందించారు. ఫ్యామిలీ పాలసీలో ఎటువంటి మార్పులు లేవని స్పష్టత ఇచ్చారు. ఐపీఎల్ తర్వాత జూన్, జులైలో టీమిండియా.. ఇంగ్లాండ్‌లో 5 టెస్టు మ్యాచులు ఆడనుంది. అప్పుడు కూడా బీసీసీఐ పెట్టిన ఫ్యామిలీ రూల్ ను ప్లేయర్స్ కచ్చితంగా పాటించాల్సిందేనని దేవ్‌దత్ సైకియా అన్నారు.

"ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఫ్యామిలీ పాలసీ మన దేశంతో పాటు, బీసీసీఐకి ఎంతో ముఖ్యమైనది. ఇది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. ఎప్పటి నుంచో ఈ రూల్స్ ఉన్నాయి. ఈ రూల్స్ ను జట్టు సమన్వయం, ఐక్యత కోసం తీసుకున్న నిర్ణయాలే" అని సైకియా పేర్కొన్నారు.

రీసెంట్ గా ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమిండియా దారుణ ప్రదర్శన చేసింది. అందుకే ఆ తర్వాత నుంచి బీసీసీఐ ఆటగాళ్ల విషయంలో పలు ఆంక్షలను విధించింది. గతంలో విదేశీ పర్యటనలో ఆటగాళ్లతో కుటుంబ సభ్యులు 45 రోజుల వరకు ఉండటానికి అనుమతి ఉండేది. కానీ ఇప్పుడు ఆ వెసులుబాటును రెండువారాలకే పరిమితం చేసింది.

## లేడి దర్శకురాలితో నిహారిక ఫీచర్ ఫిల్మ్



**బలగం టీవీ, హైదరాబాద్**

నిహారిక కొణిదెల ఒకవైపు సినిమాలలో నటిస్తునే మరోవైపు నిర్మాతగా రాణిస్తుంది. ఇప్పటికే 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాను నిర్మించి సూపర్ హిట్ అందుకున్న ఈ భామ తాజాగా మరో సినిమాను నిర్మించబోతుంది. నిహారిక తన సొంత ప్రోడక్షన్ బ్యానర్ అయిన 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' (బ్యానర్‌పై మరో ఫీచర్ ఫిల్మ్ తెరకెక్కించబోతుంది. ఈ ప్రాజెక్ట్‌కు మానస శర్మ దర్శకత్వం వహించబోతుంది.పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌లో ఇంతకుముందే క్రియేటివ్ డైరెక్టర్‌గా రెండు సిరీస్‌లను తెరకెక్కించింది మానస. మానస దర్శకత్వంలో వచ్చిన 'ఒక చిన్న ఫ్యామిలీ' జీ5 ప్లాట్‌ఫామ్‌లో ప్రసారమ వుతుండగా.. 'బెంచ్ లైఫ్' సిరీస్ సోనీలీవ్‌లో ప్రేక్షకులను అలరిస్తుంది. ఇప్పుడు ఆమె తన మూడో ప్రాజెక్ట్‌గా ఒక ఫీచర్ ఫిల్మ్‌ను రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



## సునీత ప్రయాణం ఒక అడ్వెంచర్ మూవీ

- మెగాస్టార్ చిరంజీవి

**బలగం టీవీ, హైదరాబాద్**

సునీతా విలియమ్స్ గొప్ప ధైర్యవంతురాలని, ఆమెకు సాటి ఎవరూ లేరని మెగాస్టార్ చిరంజీవి ప్రశంసించారు. రోదసిలో 9 నెలలు గడిపిన అనంతరం సునీత, బుచ్ విల్మోర్ సహా నలుగురు వ్యోమగాములు ఈ తెల్లవారుజామున భూమిని చేరుకున్నారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి తన ఎక్స్ ఖాతాలో స్పందించారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌కు స్వాగతం చెప్పిన చిరంజీవి.. ఇది చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. 8 రోజుల్లో తిరిగి వస్తామని వెళ్లి 286 రోజుల తర్వాత భూమిని చేరుకున్నారన్నారు. ఆశ్చర్యకరంగా భూమి చుట్టూ 4,577 సార్లు తిరిగారని గుర్తు చేశారు. మీరు గొప్ప ధైర్యవంతులని, మీకు ఎవరూ సాటిరారని ప్రశంసించారు. సునీత ప్రయాణం ఒక అడ్వెంచర్ మూవీని తలపిస్తోందని, ఇదొక గొప్ప సాహసమని, నిజమైన బ్లాక్ బస్టర్ అని చిరంజీవి పేర్కొన్నార

## 'మ్యాడ్ స్క్వేర్' నుంచి మరో సాంగ్ వచ్చేసింది

**బలగం టీవీ, హైదరాబాద్**

'మ్యాడ్ స్క్వేర్' నుంచి విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి పాటలు సూపర్ హిట్టయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం నుంచి మూడో గీతం 'వచ్చార్రోయ్' విడుదలైంది. మ్యా డ్ గ్యాంగ్‌కి తిరిగి స్వాగతం పలకడానికి సరైన గీతం అన్నట్టుగా 'వచ్చార్రోయ్' ఎంతో ఉత్సాహభరితంగా ఉంది. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో స్వరపరచి, ఈ పాటను స్వయంగా ఆలపించగా.. ప్రతిభావంతులైన దర్శకుడు కె.వి. అనుదీప్ సాహిత్యం అందించడం విశేషం.

